క్లుప్తంగా

దాతృత్వానికి ప్రతీక రంజాన్



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న జయచంద్రారెడ్డి

చాపాడు: రంజాన్ పండుగ సామరస్యానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని సీబీఐటీ చైర్మన్ వి.జయచంద్రారెడ్డి అన్నారు. చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) కాలేజీలో గురువారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లిం విద్యార్థుల మధ్య సోదర, స్నేహభావం పెంపొందించేందుకు దోహదపడుతాయని చెప్పారు. మనమంతా ఒక్కడేనన్న భావాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలన్నదే తమ ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీబీఐటీ ప్రిన్సిపాల్ డా.జి.శ్రీనివాసులరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం, చీరలు పంపిణీ

ప్రొద్దుటూరు: పట్టణంలోని యాచకులకు, నిస్సహాయకులకు, వృద్ధులకు ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అన్నదానం, చీరలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవీ రమణారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి మల్లెల లక్ష్మీకాంతమ్మ, కుమారుడు, మాజీ వైస్ ఎంపీపీ మల్లెల రాజారాంరెడ్డి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాలు నిర్వహించారని ప్రణదాత సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాణ్యం వెంకటేష్, ఓబులేసు, సునీల్, నారాయణరెడ్డి, న్యాయవాది ఉమంత్, రాజు పాల్గొన్నారు.

ఓటు ప్రజాస్వామ్యానికి పునాది



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

దువ్వూరు: ఓటు ప్రజాస్వామ్యానికి పునాది లాంటిదని, ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మైదుకూరు డీఎస్పీ వెంకటేశులు పేర్కొన్నారు. గురువారం డీఎస్పీ ఆధ్వర్యంలో మండలంలోని కానగూడూరు, కృష్ణంపల్లె, నారాయణపల్లె, ఇడమడక, నేలటూరు గ్రామాల్లో పోలీసులు, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛగా అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడమే పోలీసుల ధ్యేయమన్నారు. కార్యక్రమంలో మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాథరెడ్డి, దువ్వూరు ఎస్‌ఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం



ప్రచారం చేస్తున్న నాగార్జునరెడ్డి

పోరుమామిళ్ల: వలంటీర్లపై వ్యవస్థపై చంద్రబాబు ముఠా కక్ష కట్టారని పీఆర్ ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి మండిపడ్డారు. గురువారం ముసల్‌రెడ్డిపల్లెలో వైస్ ఎంపీపీ రాజశేఖర్, నాయకులతో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు కారణంగా వృద్ధులు, దివ్యాంగులు అవస్థ పడుతున్నారని తెలిపారు. మళ్లీ జగనన్న సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయని, అభివృద్ధి జరుగుతుందని నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఎంపీగా అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా డాక్టర్ సుధను గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

టీడీపీకి చెందిన పది కుటుంబాలు రాగ వెంకట సుబ్బయ్య, సుధాకర్, గుడిమె గురయ్య, సురేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి నాగార్జునరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మార్కారెడ్డి, డాక్టర్ మాబు, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, పార్టీ నాయకులు వెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, బాల వెంకటరెడ్డి, యల్లారెడ్డి, సీతారామిరెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ లక్కినేని ఓబయ్య, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో పంచాంగ పఠనం

కడప కల్చరల్ : తిరుమల–తిరుపతి దేవస్థానాల హిందూ ధర్మ ప్రచార పరిషత్ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకను ఈ నెల 9న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు విజయ్‌భట్టర్ తెలిపారు. కడప నగరం గడ్డిబజారులోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఉదయం ఆరు గంటలకు నవకలశ స్థాపన, తిరుమంజనం, విశేషాలంకారం, అర్చన, నివేదన, తీర్థ ప్రసాద వినియోగం ఉంటాయన్నారు. సాయంత్రం 5 గంటలకు టీటీడీ వేదిక్ యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆగమ సలహాదారులు డాక్టర్ కేహెచ్. వరదరాజన్ (రాజేష్ స్వామి) పంచాంగ పఠనం చేయనున్నట్లు తెలిపారు.

పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

ఎమ్మెల్యే డాక్టర్ సుధ



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి



వృద్ధురాలిని ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్: పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ స్పష్టం చేశారు. పేదలు మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలంటే రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులోని వేంకటేశ్వరనగర్, మార్తోమానగర్‌లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పథకాలు టీడీపీ నాయకులు, కార్యకర్తలకే పరిమితమయ్యాయని, నేడు జగనన్న ప్రభుత్వంలో వివక్షకు తావు లేకుండా అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో అధికారం కోసం ఆచరణకు సాధ్యం కాని హామీలిచ్చిన చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా రైతులను, మహిళలను, యువకులను మోసం చేశారని మండిపడ్డారు. మేనిఫెస్టోను భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేసి ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో కూడా ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని టీడీపీ కూటమి నాయకులు ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని, వారి మోసాలకు బలికావద్దని ప్రజలకు సూచించారు. అవినీతి రహిత సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.సుందర్‌రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, కౌన్సిలర్లు శ్రీదేవి, రామచంద్రారెడ్డి, సుబ్బరాజా, వెంకటకృష్ణ, సాంబశివారెడ్డి, చెంచయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, బూత్ కన్వీనర్లు విజయరావు, రమణయ్య, నాగరాజు, శివకుమార్ పాల్గొన్నారు.

నవరత్నాలుతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి

గోపవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలుతో అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని టీ.సండ్రపల్లె, దళితవాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ప్రజల వద్దకే పాలన అందించాలనే ఉద్దేశ్యంతో గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను నేరుగా వారి ఇళ్ల వద్దకే అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నీ మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డాయన్నారు. విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నాడు–నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి చేయడంతో పాటు చదువుకునే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారని తెలిపారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. మరోసారి మోసపూరిత వాగ్దానాలతో ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్సీకి ఘనస్వాగతం

ఇంటింటి ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డికి టీ.సండ్రపల్లెలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఇంటి వద్ద ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ అవ్వాతాతలను పెన్షన్ తీసుకున్నారా అని అడిగి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనాథరెడ్డి, మల్లెంకొండ చైర్మన్ గోవిందరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ సుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, పార్టీ నాయకులు కె.రమణారెడ్డి, సాంబశివారెడ్డి, హరికృష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, శ్రీరాములు, మల్లేష్, సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట సుబ్బయ్య (జగన్), తిరుపాలు పాల్గొన్నారు.

ముస్లింలకు అండగా ఉంటా

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనారిటీ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండల పరిధిలోని సోములవారిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. నంద్యాలలో ముస్లిం మైనారిటీలపై దాడి జరిగినప్పుడు ప్రొద్దుటూరులో తాను ఆందోళన చేపట్టానని గుర్తుచేశారు. షా హుసేన్ వలి దర్గా నిర్మాణాని రూ.కోటి విరాళం ప్రకటించానని తెలిపారు. కేహెచ్ఎం స్ట్రీట్‌లో ఒక వృద్ధురాలి కోసం స్వయంగా ఇల్లు నిర్మించి ఇచ్చానన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 4 శాతం రిజర్వేషన్ అమలు చేసి వారి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనారిటీలకు అండగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు అక్బర్, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, ఎంపీటీసీలు బోస్, మాబాషా, ఉపసర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి, నాయకులు గోటూరు వెంకటేష్, సెల్ సుబ్బయ్య, భూమిరెడ్డి నాగార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, గోసా మనోహర్, మాజీ జెడ్పీటీసీ గోర్ల రామలక్ష్మి సుబ్బయ్య, మాజీ కౌన్సిలర్ పాతకోట కష్ణవేణి, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షురాలు మద్దూరి దేవి, పద్మశాలీ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, నగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి తదితరులు పాల్గొన్నారు.

7న ఆర్యవైశ్యుల ఆత్మీయ సభ

ఈనెల 7న సాయంత్రం 5 గంటలకు నియోజకవర్గానికి సంబంధించి ఆర్యవైశ్యుల ఆత్మీయ సభను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. వైఎంఆర్ కాలనీలోని శ్రీవాసవి కల్యాణ మండపంలో నిర్వహించే సభకు ఆర్యవైశ్యులంతా తరలిరావాలని ఆయన కోరారు.

కలసపాడులో గ్రామదర్శిని



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ చిరంజీవి

కలసపాడు: కలసపాడులో గురువారం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో అందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. ఎవరి ఓటును వారు వినియోగించుకోవాలని, ప్రలోభాలకు, మద్యం, డబ్బులకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేసుకోవాలని తెలిపారు. ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ నాగేంద్ర, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, కానిస్టేబుల్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగించడం చంద్రబాబు నైజం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట: ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజలను మోసగించడం చంద్రబాబు నైజమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి విమర్శించారు. ఖాజీపేట మండలం నాగసానిపల్లె గ్రామంలో గురువారం టీడీపీకి చెందిన టి. చలపతి, టి.అయ్యవారయ్య, వెంకటేశు, బత్తల వెంకటసుబ్బయ్య, రమేష్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే రఘురామిరెడి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మ్యానిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తొలగించిన ఘనత చంద్రబాబుదేనని మండిపడ్డారు. నేడు మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు మోసపూరిత హామీలతో ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని 98 శాతం హామీలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

చంద్రబాబుకు గుణపాఠం తప్పదు

గ్రామీణ ప్రాంతాల్లోకి గ్రామ పరిపాలన తీసుకువచ్చి గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ తెచ్చారని కొనియాడారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి గ్రామాల్లోనే అన్ని వసతులు కల్పించారని తెలిపారు. సీఎం జగన్ పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలకు మేలు చేసే సీఎంను తిరిగి గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలను మోసగించే చంద్రబాబుకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, బి.మఠం జెడ్పీటీసీ రామగోవిందరెడ్డి, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ అధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, నాగసానిపల్లె సర్పంచ్ నక్కా రమాదేవి, ఎంపీటీసీ శ్రీదేవి, ఆంజనేయకొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డి, నక్కా సుధాకర్, ఏవీ సుబ్బారెడ్డి, ఇడగొట్టు శేషు పాల్గొన్నారు.

నేడు చియ్యపాడులో ఎన్నికల ప్రచారం

చాపాడు: మండల పరిధిలోని చియ్యపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ లక్షుమయ్య తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి చియ్యపాడు పంచాయతీలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఎంపీపీ కోరారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



నక్కలదిన్నెలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌ఓ, డీఎస్పీ

మైదుకూరు: వచ్చే ఎన్నికల్లో ప్రశాంత పోలింగ్‌కు అందరూ సహకరించాలని అర్బన్ సీఐ ఏపీ మస్తాన్ కోరారు. పల్లెదర్శిని కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మండలంలోని ఎస్.ఎర్రబల్లె, సోమయాజులపల్లె గ్రామాల్లో గ్రామస్తులతో మాట్లాడారు. రెండు గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించి అక్కడ సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజాస్వామ్యయుతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియకు విఘాతం కలిగే విధంగా ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

నిర్భయంగా ఓటేయండి

చాపాడు: త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవచ్చని మైదుకూరు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ చంద్రమోహన్ సూచించారు. మండలంలోని నక్కలదిన్నె, కుచ్చుపాప గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను గురువారం డీఎస్పీ వెంకటేశులుతో కలిసి ఆర్‌ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాలైన ఏర్పాట్లు చేశామన్నారు. తహసీల్దారు భూషణం, ఎంపీపీ లక్షుమయ్య, మహేశ్వర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రతనాల వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో రతనాల వేంకటేశ్వరస్వామి

ప్రొద్దుటూరు కల్చరల్: పాతమార్కెట్‌లోని లలితాదేవి, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున శ్రీదేవి, భూదేమి సమేత వేంకటేశ్వరస్వామి, స్వామివారి చెల్లెలు లలితాదేవి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి అలంకరించారు. సాయంత్రం మహిళలు సామూహికంగా కుంకుమార్చన చేసి విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు గుణకనపల్లెలో ప్రచారం

లింగాల : మండలంలోని గుణకనపల్లె గ్రామంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డిలు తెలిపారు.

నేడు మదూరులో..

తొండూరు : మండలంలోని మదూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం 3 గంటలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి తెలిపారు. పులివెందులలో వైఎస్ మధురెడ్డి స్వగృహం నుంచి ర్యాలీగా మదూరు గ్రామానికి చేరుకుని ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.

పారదర్శక పాలనకు అండగా నిలవండి



ప్రచారం చేస్తున్న కె.రమణారెడ్డి

బద్వేలు అర్బన్: నవరత్నాలు పథకాలతో నవశకం పూరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలనకు ప్రజలంతా మరోసారి అండగా నిలవాలని నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని అనంతరాజుపురం పంచాయతీ ఎగువ, దిగువ బోయనపల్లె గ్రామాల్లో, బోయనపల్లె ఎస్సీకాలనీలో గురువారం ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడ్డాయని, మరోసారి జగనన్న ముఖ్యమంత్రి అయితే ప్రతి పేదవాడికి మరింత మేలు జరుగుతుందన్నారు. జగనన్న పాలనలో పేద, మధ్య తరగతి ప్రజలు సుఖంగా జీవిస్తుంటే చంద్రబాబు ఓర్వలేకపోతున్నారని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్ పంపిణీలో కూడా కుట్రలు చేయించి ఇంటి వద్ద పెన్షన్లు అందకుండా చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, పెద్దపోలిరెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, పంచాయతీ ఉప సర్పంచ్ కుప్పాలరమణ, నాయకులు రామచంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, వెంకటయ్య, ప్రతాప్‌రెడ్డి, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గౌరవం



బోధనా సామాగ్రిని పరిశీలిస్తున్న ఎంఈఓలు పద్మలత, నరహరిశర్మ, ఉపాధ్యాయులు

మైదుకూరు: చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని మైదుకూరు ఎంఈఓ–1 టీఎం పద్మలత అన్నారు. గురువారం మండలంలోని సుంకులుగారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలకు డాక్టర్ వాసుబాబు అనే ప్రవాసాంధ్రుడు రూ.25 వేలు విలువైన బోధనా సామాగ్రి, సైన్స్ ల్యాబ్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని.. చదువు చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. డాక్టర్ వాసు బాబు వితరణ చేసిన బోధనా సామాగ్రి, సైన్స్ పరికరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు స్థానిక పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. ఎంఈఓ–2 నరహరిశర్మ మాట్లాడుతూ డాక్టర్ వాసు బాబు అందించిన బోధనా సామాగ్రి, సైన్స్ పరికరాలను సుంకులుగారిపల్లె పాఠశాల పిల్లలే కాకుండా, కాంప్లెక్స్ పరిధిలోని మిగిలిన 12 పాఠశాలలకు చెందిన పిల్లలు కూడా వినియోగించుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వాసుబాబు తెలుగు రాష్ట్రాల్లో 270 ప్రభుత్వ పాఠశాలలకు రూ.1.50 క్లో విలువైన బోధనా సామాగ్రిని అందజేశారని వివరించారు.

వలంటీర్ల రాజీనామా



మున్సిపల్ కమిషనర్‌కు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

మైదుకూరు: మైదుకూరు మున్సిపాలిటీ 11వ వార్డుకు చెందిన 6వ సచివాలయం పరిధిలోని వలంటీర్లు గురువారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. సచివాలయం పరిధిలోని 11 మంది వలంటీర్లు మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియాకు రాజీనామా లేఖలు అందజేశారు. అనంతరం వలంటీర్లు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఇన్నాళ్లు పనిచేశామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాన్ని నడుపుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చేందుకు తాము కృషి చేస్తామని స్పష్టం చేశారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఆదిత్యరెడ్డి

కాశినాయన: సార్వత్రిక ఎన్నికల్లో కడప పార్లమెంటు అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని బాలాయపల్లె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలను అందించారన్నారు. ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని, తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్న తిరుమలరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వీరారెడ్డి, పార్టీ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

పోరుమామిళ్ల: పట్టణంలోని 175 ముస్లిం కుటుంబాలకు గురువారం యువనేత డీసీ ఆదిత్యారెడ్డి రంజాన్ తోఫా పంపిణీ చేశారు. బద్వేలు మాస్క్ కమిటీ అధ్యక్షుడు అల్లాబకాష్ ప్రతి ఏడాది రంజాన్ సందర్భంగా పేదలకు నిత్యావసర వస్తువులు అందచేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా ఆయన రంజాన్ తోఫాను యువనేత ఆదిత్యారెడ్డి ద్వారా పేదలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సీఎం బాషా, కో ఆప్షన్ మెంబర్ అల్లా, ఎంపీటీసీ ఇస్సాక్, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవి, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి, పార్టీ నాయకులు రుద్రవరం రాము, రవిచంద్రారెడ్డి, పుల్లారెడ్డి, బద్వేలు ముస్లిం నాయకులు మౌలాలి, మహబూబ్‌బాషా, ఖాదర్‌బాషా, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్.. పరేషాన్

- సచివాలయాల వద్ద పడిగాపులు
- చంద్రబాబు నిర్వాకంతో పునరావృతమైన నాటి పరిస్థితులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పండుటాకులు



పెన్షన్ కోసం సచివాలయం వద్ద ఎదురు చూస్తున్న వృద్ధురాలు

బద్వేలు అర్బన్ : ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దే పెన్షన్లు పొందే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులపై టీడీపీ కక్ష కట్టింది. ఓట్ల రాజకీయంతో చంద్రబాబు పుణ్యమా అని మళ్లీ పండుటాకులు సచివాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఓ వైపు ఎండ తీవ్రత తట్టుకోలేక ... మరోవైపు సచివాలయాల్లో గంటల తరబడి నిరీక్షించలేక వృద్ధులు అష్టకష్టాలు పడ్డారు. చంద్రబాబు వల్లే తమకు ఈ కష్టాల వచ్చాయని శాపనార్థాలు పెట్టారు.

వృద్ధులకు అవస్థలు

మున్సిపాలిటీ పరిధిలోని 23 సచివాలయాల పరిధిలో 7,553 మంది, మండల పరిధిలోని 9 సచివాలయాల పరిధిలో 3,317 మంది పెన్షన్‌దారులున్నారు. వీరికి గడిచిన ఐదేళ్లలో ప్రతి నెల వలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దనే పెన్షన్ అందించేవారు. ఎన్నికల కోడ్ సాకుతో చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వలంటీర్ల ద్వారా పెన్షన్ పంపిణీని అడ్డుకున్నారు. దీంతో బుధవారం నుంచి సచివాలయాల వద్ద వయోవృద్ధులు, దివ్యాంగులు ఎండకు తాళలేక ఆపసోపాలు పడ్డారు.

వృద్ధులపై కక్ష సాధింపు



ఐదేళ్లు ఏ కష్టం లేకుండా ఇంటి వద్దే వలంటీర్ల ద్వారా పెన్షన్ తీసుకుంటుండేవాళ్లం. ఎన్నికల కోడ్ పేరుతో చంద్రబాబు చేసిన పనికి అవస్థలు పడాల్సి వస్తుంది. వృద్ధులపై చంద్రబాబు కక్ష కట్టారు. ఇది సరైన పద్ధతి కాదు.

– సగిలి చిన్నక్క, మడకలవారిపల్లె, బద్వేలు

చంద్రబాబుకు మనసు లేదు



చంద్రబాబుకు పేదలంటే గిట్టదు. ఐదేళ్లు ఏ కష్టం లేకుండా ఇంటి వద్దే పెన్షన్ తీసుకునే వృద్ధులను ఆయన ఇబ్బందులకు గురిచేశారు. చంద్రబాబుకు మనసే లేదు.

– పి.అంకమ్మ, ఆంజనేయనగర్, బద్వేలు